తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
25 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 80
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

**ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి**

తరంగాలు-రాయ్‌పుర్,

మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో

-మిగతా 2 లో

# హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు







## చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

- నిర్మాణానికి జిహెచ్ఎంసి అనుమతి లేదు
- స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు
- ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు
- క్రమబద్ధీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు
- కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనర్

తరంగాలు-హైదరాబాద్,

మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమన్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడాలు ఉన్నందునే కూల్చి వేయడం జరిగిందన్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి

-మిగతా 2 లో




## వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- త్వరితగతిన సిద్ధం చేయండి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

-మిగతా 2 లో



## ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

- పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటి సిఎం భట్టి

తరంగాలు-న్యూఢిల్లీ

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేప్టారని అన్నారు. వీటిని కూల్చేయడం

-మిగతా 2 లో

## వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిఆర్ఎస్ పాలనలో అద్భుతంగా అభివృద్ధి చేశాం
- ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగ ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టి విజయవంతంగా

-మిగతా 2 లో

## 36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత




- ప్రత్యేక ఆపరేసన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్
- దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా

-మిగతా 2 లో



## చెరువుల ఆక్రమణలపై గతంలోనే హైకోర్టు తీర్పు

- మళ్లీ నాగార్జునకు స్టే ఎలా ఇస్తారు
- జడ్జిలు దీనిపై పునరాలోచన చేయాలి
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై 2014లోనే ఉత్తర్వులు
- కెటిఆర్ హయాంలో అనేక చెరువులు మాయం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

తరంగాలు-హైదరాబాద్,

పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దుయ్యబట్టారు. ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని

-మిగతా 2 లో

## మహిళలపై చేసిన వ్యాఖ్యలు యథాలాపంగా చేసినవే



- మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు
- ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన
- మహిళా కమిషన్ ముందు హాజరైన కెటిఆర్
- రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు
- రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు

తరంగాలు-హైదరాబాద్,

తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి

-మిగతా 2 లో



## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా.

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,

రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడించారు. కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని.. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరువు ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది. తొలగించిన అనేక నిర్మాణాలలో ఎన్- కన్వెన్షన్ కూడా ఒకటని తెలిపింది. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల , బఫర్ జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ విడుదలైంది. 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడింది ఎన్- కన్వెన్షన్ పై 2017 నుండి కేసు పెండింగ్‌లో ఉంది. ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవని హైడ్రా తెలిపింది. ఎన్- కన్వెన్షన్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ / ప్రాసెస్‌ను స్పష్టంగా తారుమారు చేస్తోందని..వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని హైడ్రా పేర్కొంది. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ ఎన్-కన్వెన్షన్‌కు ఎటువంటి భవన నిర్మాణ అనుమతిని ఇవ్వలేదని స్పష్టం చేసింది హైడ్రా. ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించింది, కానీ సంబంధిత అధికారులచే తిరస్కరించారని వెల్లడించింది. టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదాస్పదం అవుతోంది. అది పట్టా భూమి అని, అందుకే నిర్మాణం చేపట్టినట్లు నాగార్జున చెబుతున్నారు. కోర్టులో స్టే ఉన్నా, హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేశారని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. కూల్చివేతపై కీలక ప్రకటన చేసింది. ఎఫ్‌టిఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటల భూమిని ఎన్ కన్వెన్షన్ ఓనర్ ఆక్రమించినట్లు హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమ్మిడికుంట చెరువు, ఎఫ్‌టిఎల్, బంఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాం. ఈ రోజు కూల్చిన నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపారు అని హైడ్రా స్పష్టం చేసింది. తుమ్మిడికుంట, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై 2014లోనే హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. 2016లో హెచ్ఎండీఏ ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2014లో హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేశాక ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. నిబంధనలు ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించమని హైకోర్టు సూచించింది. ఎన్ కన్వెన్షన్ ప్రతినిధుల సమక్షంలోనే ఎఫ్‌టీఎల్ సర్వే చేసి నివేదిక అందించాం. మేమిచ్చిన నివేదికపై ఎన్ కన్వెన్షన్ ప్రతినిధులు మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించారని హైడ్రా పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఎలాంటి స్టే ఇవ్వలేదు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ.. ఎన్ కన్వెన్షన్ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటలను ఎన్ కన్వెన్షన్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఆక్రమణలను రెగ్యులర్ చేయించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది.. కానీ అధికారులు తిరస్కరించారు. తమ్మిడికుంట చెరువు ఆక్రమణల వల్ల హైటెక్స్ పరిధిలోని నాలాలు మూసుకుపోయి వరద వస్తుంది. ఆక్రమణల వల్ల తమ్మిడికుంట చెరువు 50 నుంచి 60 శాతం వరకు కూచించుకుపోయిందని హైడ్రా వెల్లడించింది.

# 36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత

(మొదటి తరువాయి)

గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం.హైదరాబాద్ నగరంలో ట్రేడింగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చా÷-టర్డ÷డ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడింగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

# వైద్యరంగగాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి తరువాయి)

అమలు చేసిందని తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. 'నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు' అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్' ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36? డెంగీ కేసులు అధికంగా నమోదయ్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. మీకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంతోమంది కుటుంబాల్లో అంతులేని దుఃఖాన్ని మిగిలించిందని అన్నారు.

# చెరువుల ఆక్రమణలపై గతంలోనే హైకోర్టు తీర్పు

(మొదటి తరువాయి)

హైకోర్టు 2014లోనే ఉత్తర్వులిచ్చిందని, కానీ, పదేళ్లు అధికారంలో ఉన్న భారాస కూలగొట్టలేదని అన్నారు. ఇందుకు దీనిని తొక్కి పెట్టారో కెటిఆర్ చెప్పాలన్నారు. కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేశారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెరువులు ఎక్కడెక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. భారాస, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా బృందం కూల్చివేసిన ఘటన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. మూడున్నర ఎకరాలు తుమ్మడి చెరువును కబ్జా చేసి కన్వెన్షన్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా నేలమట్టం చేసింది. ఈ క్రమంలో హైకోర్టునుఆశ్రయించడంతో నాగార్జునకు ఊరట లభించింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ రఘునందనరావు స్పందించారు. 'గౌరవ న్యాయ మూర్తులకు విజ్ఞప్తి.. లంచ్ మోషన్ అని.. ఆగం ఆగం కేసులు వినకండి. ఒక్క బిల్డింగ్ కూలిపోతే ఏమవుతుంది.. 2007, 2008లో చెరువుల కాపాడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చెరువులో నిర్మాణాలు ఉంటే ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కూల్చాలని సుప్రీంకోర్టు చెప్పింది. మళ్ళీ జడ్జీలు స్టే ఇచ్చుడు ఏంది..? పిల్లలు నాలల కొట్టుకుపోతే ఏం చేశారు..?. డీ మార్కు చేసిన అనుమతులు లేకుండా కట్టిన నిర్మాణలను కూల్చివేయాలని హైకోర్టు చెప్పింది. ఒక్కసారి హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత మళ్ళీ హైకోర్టు జడ్జిలు చేయబడమేంటి..?. దయచేసి హైకోర్టు జడ్జిలు కూడా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు సహకరించాలని న్యాయస్థానానికి రఘునందనరావు విజ్ఞప్తి చేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు డ్రామాలు రక్తికట్టించేలా మాట్లాడుతున్నారు. 1994కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో మిరాలం చెరువు కబ్జాపై స్పందించారు. 2010 లో ఎఫ్టీఎల్, శిఖంలలో ఎవరు ఏం కట్టినా కూల్చివేయాలని కోర్టు చెప్పింది. 157జీవోను 6 /4 2010లో ప్రభుత్వం తీసుకుని వచ్చింది.

# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

(మొదటి తరువాయి)

నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

(మొదటి తరువాయి)

శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి తగు మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

(మొదటి తరువాయి)

సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# మహిళలపై చేసిన వ్యాఖ్యలు యథాలాపంగా చేసినవే

(మొదటి తరువాయి)

గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా.

(మొదటి తరువాయి)

వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

తరంగాలు

# రైతులందరికీ షరతుల్లేకుండా రుణ మాఫీ చేయాలి




-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**తరంగాలు /సంగెం**
కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీని అమలు చేయాలని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సంగెం మండలం కాపులకనపర్తి సొసైటీ ఎదుట నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వైఖరితో రాష్ట్రంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నదని వాపోయారు. ఉద్యమంలో రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కేసీఆర్ ప్రభుత్వం అన్నీ అమలు చేసిచూపించిందని, దేశంలో గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిందని కొనియాడారు. రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో 40వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, క్యాబినెట్‌లో మాత్రం 31వేల కోట్లు కేటాయించారని, బడ్జెట్‌లో 17 వేల కోట్లు కేటాయించారని, తీరా చూస్తే 7500 కోట్లు మాత్రమే మాఫీ చేశారని, ఇదెక్కడి లెక్క అని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తిగా చేశామని రేవంత్‌రెడ్డి ప్రకటనలు చేస్తున్నారని, మరోవైపు ఆర్థిక మంత్రి ఇంకా చేయలేదు, చేస్తున్నామని మాట్లాడుతున్నారని, ఖమ్మంలో మరో మంత్రి 30 శాతం మందికే ఇచ్చామని, ఇంకా చేస్తామంటున్నారని, మాఫీ లెక్కలపై ప్రభుత్వానికే క్లారిటీ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సీజన్ ప్రారంభంలో రోహిణి కార్తెలో రైతులకు రైతుబంధు అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ మాత్రం పంట కోతల సమయంలో ఇచ్చిందని, ఈ యేడాది ఇంత వరకు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజలు, రైతులందరూ కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి తప్పు చేశామని బాధపడుతున్నారని, తాము ఎక్కడికి వెళ్లినా ఇదేవిషయాన్ని మాట్లాడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో ప్రతిపక్షం అంతకంటే ముఖ్యమని, కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నింటినీ అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు సారంగపాణి, జిల్లా నాయకుల నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, మండల యూత్ నాయకులు, ముఖ్య నాయకులు,రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**తరంగాలు/పర్వతగిరి:**
సోమవారం రోజు పాఠశాలలకు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెలవు కావడంతో శనివారం రోజు మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణలతో పాటలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులకు భారతీయుల యొక్క పండుగలు, వాటి విశిష్టతలను తెలపడం కొరకే ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ రకాలైన వేడుకలను నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంపకవల్లి అన్నారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ ధనరాజ్ మరియు గోపి రాజ్ బిక్షపతి, సదానందం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ సింగరేణి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలల్లో వంటగది, పరిసరాలు పరిశీలించారు. స్టోర్ లో సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. చదువు ఎంతో ముఖ్యమైనదని, చదువుతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల నిర్వహణ, శాంపిళ్ళు టి హబ్ కు పంపుతున్నది, మందుల లభ్యత ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు.


# మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలి

-బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో నిత్యం బీసీ సమస్యలపై గళం విప్పుతు. బీసీలను అణగారిన కులాలుగా చూస్తున్నటువంటి వాళ్ళని భరతం పడుతూ బీసీ సమస్యలే తన సమస్యలుగా బీసీల అభివృద్ధి తన సంక్షేమంగా భావించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు నూతనంగా ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించి బీసీల గొంతుకకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని అయినా అన్నారు ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ కూడా నిత్యం బీసీ సమస్యలపైనే బీసీలు ఎదుర్కొంటున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలు ముందుండాలని నిత్యం ప్రశ్నించే గొంతుక ను గౌరవించి బిసి ల తరుపున తీన్మార్ మల్లన్న మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, ఎర్రవెల్లి గంగాధర్, మహేశ్వరపు నరేష్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు

# అమరవరపు సతీష్ కీ జానపద సామ్రాట్ పురస్కారం


**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్, తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నం, గురజాడ కళాక్షేత్రం వేదికగా ఉత్తరాంధ్ర జానపద జాతర 2024 ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి తెలంగాణ రాష్ట్రం తరఫున సతీష్ మహిళా డప్పు బృందం విన్యాసం మరియు ఒగ్గు డోల్ విన్యాసాల ప్రత్యేక ప్రదర్శనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ హోంశాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత ప్రఖ్యాత చలనచిత్ర నటులు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవములో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన యువ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ డప్పు కళకు అందిస్తున్న సేవలకు గాను జానపద సామ్రాట్ గౌరవ పురస్కారాన్ని రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి చేతుల మీదుగా అందజేసి గౌరవంగా సత్కరించారు. ఈ యొక్క అవార్డు రావడానికి కృషి చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,, మామిడి హరికృష్ణ అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మహిళా డప్పు కళా బృందం సభ్యులు అపర్ణ, గంగ, రమణ, సంధ్య, మార్తా, జ్యోతి,అనిత వీరబాబు శోభన్ కల్పనా స్వరూప నాగమణి, రేణుక రాణి రజిత, ధనమ్మ,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# గవర్నర్ ను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

-జిల్లా పర్యటనకు రావాల్సిందిగా కోరిన రఘురాం రెడ్డి,మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికం, పర్యాటకంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఇటు ఖమ్మం ఖిల్లా, దక్షిణ ఆసియాలోనే పెద్దదైన బౌద్ధ స్థూపం, కూసుమంచి లో కాకతీయులు నిర్మించిన శైవాలయం,అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంతో పాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సింగరేణి, పలు కేంద్రీయ పరిశ్రమలు, ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. తమరు రాష్ట్ర గవర్నర్ గా.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తే.. మరింత ప్రాచుర్యం లభిస్తుందని, వీలైనంత త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పందిస్తూ.. తప్పకుండా వీలైనంత త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తానని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి మాటిచ్చారు. ఎంపీ స్పందిస్తూ గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గోదాములను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** హైదరాబాద్ లోని ముషిరాబాద్ గోదాములను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను పరిశీలించారు. గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోడౌన్ సిబ్బంది శాలువా తో సన్మానించారు,ఆర్ ఏం వేణుగోపాల్ పూల మొక్కను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం. వేణు గోపాల్, ఈఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమయం వృధా చేయొద్దు

**-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** విద్యార్థులు సమయం వృథా చేయకుండా లక్ష్యసాధన వైపు వెళ్లాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం కాజీపేటలోని ఎన్ఐటి కళాశాలలో యూజీ మొదటి సంవత్సరం చదువుతున్న వివిధ బ్రాంచ్ కు చెందిన విద్యార్థి, విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం కి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పట్టుదలతో చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. కొన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీలు, సిటీకి నాలుగు కిలోమీటర్ ల ఉంటాయని కానీ వరంగల్ లో చదివే విద్యార్థులకు సిటీ అన్నివైపులా దగ్గరలో ఉంటుందని తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా మంచి మార్గంలో వెళ్లాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్,సిఐ సుధాకర్ రెడ్డి ,ఎస్సై లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ రాజకుమార్ ని కలిసిన ఆటో యూనియన్ సభ్యులు



**పినపాక /తరంగాలు**
ఏడుళ్ల బయ్యారంసబ్ ఇన్స్పెక్టర్. ఆఫ్ పోలీస్ ఇమ్మడి రాజ్ కుమార్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆటో యూనియన్ సభ్యులు పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజకుమార్ మాట్లాడుతూ ఆటోకి టాప్ నెంబర్ తో పాటు సెల్ నెంబర్ ఉండాలని, ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిమాలు పాటించాలి అని పలు సూచనలు చెచారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుది గొండ రామకృష్ణ జక్కుల అశోక్ గంగయ్య మాలోత్ సురేష్ కోడిరెక్కల రమేష్ సాంబ సతీష్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# షాధిముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాధిముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 27 మంది లబ్ధిదారులకు,షాధి ముబారక్ చెక్కులను,96 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు





**-హౌసింగ్ కమిటీ నిర్లక్ష్య ధోరణి మారాలి**
**-ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సూచన**
**-డైరెక్టర్ల ఇంటిని ముట్టడించి నిరసన తెలిపిన జర్నలిస్టులు**
**-ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్**
**-వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఆగస్టు 24:** 400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు,గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని,వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపంతో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు.జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు.వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి,శ్రీదేవి,జర్నలిస్ట్ నేతలు పానకాలరావు,వెంకటకృష్ణ, తిరుపతిరావు,గోవింద్, నరేంద్ర,బండి కుమార్,పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను,అక్షర విక్షణం రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సం పల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు, మురళి,నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సిసి రోడ్లు డ్రైనేజీల శంకుస్థాపన

**-మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి ఖమ్మం నగరం 2వ డివిజన్లోని పాండురంగపురం లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ,రోడ్లు ప్రగతి సూచికలని,నియోజకవర్గ పరిధిలో అవసరమున్న ప్రతిచోట రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.నాణ్యతలో రాజీ లేకుండా,నిర్ధారిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు.రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు.నగరం అందంగా,పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవరించాలన్నారు. కొత్తగా ఇండ్లు నిర్మించుకుంటున్న కాలనీలకు రోడ్డు మార్గాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల సమయం కావున పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యంగా సీతంపేట డ్రైనేజీ పనులు





**-జిల్లా కలెక్టర్, గ్రామపంచాయతీ అధికారుల ఆదేశాల మేరకే పనులు**
**-అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న ప్రజలు**
**-పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు**

**పినపాక /తరంగాలు**
ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ పునర్నిర్మాణ పనులను చేపడుతున్నామని శనివారం పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. గతంలో సీతంపేట గ్రామంలోని డ్రైనేజీ సమస్యలతో సతమతమయ్యేదని, పైఅధికారుల ఆదేశంతో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శుల సహాయంతో వారం రోజులగా నిర్విర్వమంగా జెసిబిల సహాయంతో డ్రైనేజీ పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు సీతంపేట డ్రైనేజీ మురుగునీరు రోడ్డు మీదికి పారడంతో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు ఆదేశాలతో ప్రజల సౌకర్యార్థం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆక్రమించడంతో సమస్య ఏర్పడిందన్నారు. డ్రైనేజీ పూడిక వ్యవస్థను పోలీసుల సహకారంతో చేపట్టామని, చిన్న సంఘటనలు తప్ప, పెద్ద ఘర్షణలేమి జరగలేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరూ తమ పంచాయతీ పరిధిలో వర్షాకాలం దృశ్య ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పనులు చేపట్టాలన్నారు. దోమలు ప్రబలకుండా పాకింగ్ కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# వైరాలో అసల కు మించి నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలు

## -యదేచ్ఛగా సాగుతున్న నకిలీ దంతాలు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా,వైరా:**
బ్రాండెడ్ కంపెనీ ఎలక్ట్రానిక్ వస్తువుల కంటే మించి నకిలీ వస్తువులు ఎక్కువగా అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు. కంటి చూపుకు తళ తళ మెరుస్తూ కనిపిస్తుంటాయి.అయితే కేవలం చూపులకే ఆ వస్తువుల్లో నాణ్యత కనిపిస్తుంది.ఆ వస్తువులు బ్రాండెడ్ వస్తువులు అని నమ్మి కొనుగోలు చేసిన తర్వాత అసలు వ్యవహారం బయటపడుతుంది.బ్రాండెడ్ కంపెనీలకు చెందిన అసలు వస్తువులు మించి నకిలీ వస్తువులు చూపులకు షైనింగ్ గా ఉంటున్నాయి.ఆ నకిలీ వస్తువులపై అచ్చు గుద్దినట్టు బ్రాండెడ్ కంపెనీ పేర్లు కనిపిస్తున్నాయి.దీంతో నకిలీ వస్తువులే బ్రాండెడ్ కంపెనీ వస్తువులని వినియోగదారులు కొని మోసపోతున్నారు.ఇది వైరాలో కొనసాగుతున్న ఎలక్ట్రానిక్ వస్తువుల దందా. వైరాలో రాజస్థాన్ నుంచి వచ్చి ఎలక్ట్రానిక్స్ తో పాటు ఇతర పలు రకాల దుకాణాలు నడుపుతున్న వారు నకిలీ మాఫియాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.పలు ప్రముఖ కంపెనీలకు చెందిన పేర్లతో విద్యుత్ వైర్లు,ఫ్యాన్లు, స్విచులు, ఇలా ఒక్కటేమిటి.. గృహ అవసరమైన అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు నకిలీవే విక్రయిస్తున్నారు. అంతేకాకుండా హార్డ్వేర్ షాపుల్లో కూడా చిన్నపాటి శీల నుంచి ఇంటి తలుపులకు ఉపయోగించే డోర్ లాకుల వరకు ప్రముఖ కంపెనీలకు దీటుగా తయారుచేసిన నకిలీ వస్తువులను విక్రయిస్తున్నారు. వైరాల్లో పుట్టగొడుగుల్లా



వెలిసిన దుకాణాలు వైరాలో రాజస్థాన్ కు చెందిన పలువురు వ్యాపారుల దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వైరాలోని మధిర రోడ్డు తో పాటు, మధిర క్రాస్ రోడ్ సమీపంలో, ఎస్బిఐ వైరా టౌన్ బ్రాంచ్ పక్కన, పాత బస్టాండ్ సెంటర్లో రాజస్థాన్ చెందిన వ్యాపారులు ఎలక్ట్రానిక్స్, హార్డ్వేర్ దుకాణాలు ఏర్పాటు చేశారు. అయితే వీరంతా స్థానికంగా ఉన్న ఎలక్ట్రీషన్లకు కమీషన్ ఇస్తూ ప్రముఖ కంపెనీ పేర్లతో తయారైన నకిలీ వస్తువులను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ఈ ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లిన వినియోగదారులు అరకొరగా పనిచేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి వైరింగ్ కి ఉపయోగించే వైరు నుంచి ఇతర అన్ని సామాగ్రి నకిలీవే విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దుకాణాలపై అధికారుల కనీస పర్యవేక్షణ కొరవడింది. అనేకమంది వినియోగదారులు కంపెనీ పేరుతో ఉన్న ఫ్యాన్లు తీసుకొని వెళ్లి ఆ ఫ్యాన్లు సక్రమంగా తిరగత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఢిల్లీ నుంచి నకిలీ వస్తువుల దిగుమతి వైరాలోని పలు ప్రాంతాల్లో రాజస్థాన్ వ్యాపారులు ఏర్పాటు చేసిన దుకాణాలకు బ్రాండెడ్ కంపెనీ పేర్ల మీద తయారు చేసిన నకిలీ వస్తువులు ఢిల్లీ నుంచి సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో రాజస్థాన్ చెందిన బడా వ్యాపారులు పలు ప్రముఖ కంపెనీలకు చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు ఇతర వస్తువులను ఆ కంపెనీ వస్తువుల్లా అచ్చు గుద్దిన్నట్లు నకిలీ వస్తువులను తయారు చేసి సరఫరా చేస్తున్నారు.ఢిల్లీ నుంచి ట్రాన్స్పోర్ట్ లో వైరాకు ఆ వస్తువులను దిగుమతి చేస్తున్నారు. వైరాలోని ఎస్బిఐ బ్యాంకు పక్కన ఉన్న ఓ వ్యాపారి నకిలీ వస్తువులను తన దుకాణంలో విక్రయించటంతో పాటు రెబ్బవరం గ్రామంలోని కొన్ని దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వైరాలో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయాలను అరికట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.గోల్డ్ మెడల్ మెయిన్ ఒక్క రోజుకే కాలిపోయింది.నూకవరపు అయ్యప్ప చౌదరి, వైరా ఇటీవల వైరాలోని మధిర రోడ్ లో ఉన్న ఓ రాజస్థాన్ ఎలక్ట్రికల్ దుకాణంలో గోల్డ్ మెడల్ కంపెనీ మెయిన్ ను కొనుగోలు చేశా.ఉదయం బిగించిన మెయిన్ సాయంత్రానికి కాలిపోయింది. ఈ మెయిన్ నకిలీదిగా అనుమానం వచ్చి షాపు అతనిని ప్రశ్నించా. అయితే మెయిన్ బిగించడంలో లోపం ఉందని అతను బుకాయించాడు.వైరాలో పలువురు వినియోగదారులు ఈ నకిలీ వస్తువుల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు.

# జంగా రాఘవ రెడ్డి,శివసేన రెడ్డి,జితేందర్ రెడ్డి లకు ఘన సన్మానం






**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒళంపిక్ సంఘం చైర్మన్ గా ఉన్నా జంగా రాఘవరెడ్డి ఇటీవల తెలంగాణ కో ఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటేడ్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ లో గల పరిశ్రమ భవన్ లో తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులు గా విచ్చేసిన తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి , ముఖ్య సలహాదారులు ఏ పీ జితేందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు.అనంతరం తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశంనిర్వహించి 2024-25 సంవత్సరానికి గాను ఖో ఖో పోటీల నిర్వహణ కేటాయింపులు జరిపి జంగా రాఘవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, జాతీయ, అంతర్జాతీయ రిఫరీలు తదితరులు పాల్గొన్నారు.

# కుసుమంచి ఎస్సై నాగరాజు ను కలిసిన

## -కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ధరావత్ సురభి నాయక్.



**తరంగాలు/పాలేరు ఆర్సి:**
కుసుమంచి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న జె నాగరాజు ను కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ధరావత్ సురభి నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సై ని కలిసిన వారిలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ధరావత్ సురభి నాయక్,సామాజిక ఉద్యమకారుడు వద్యా రాజేష్ నాయక్,చంద్రు నాయక్,భూక్య కుమార్ నాయక్,తదితరులు ఉన్నారు.

# ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎలుమకంటి రాజశేఖర్

**తరంగాలు/సంగెం**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ ధూపకుంట గ్రామానికి చెందిన ఎలుమకంటి రాజశేఖర్ వరంగల్ బిజెపి ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగింది. ఎలుమకంటి రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా నిస్వార్ధంగా చేసిన సేవను గుర్తించి వరంగల్ జిల్లా స్థాయిలో ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా కార్యదర్శిగా నాకు పదవి ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. గ్రామం నుండి డివిజన్ నుండి జిల్లా స్థాయి వరకు భారతీయ జనతా పార్టీ బలో పితానికి నేను కృషి చేస్తానని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ జిల్లా పదవి అవకాశం కల్పించిన వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మార్తిన్ లూథర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ డాక్టర్. పెసర విజయం చందర్ రెడ్డి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మరియు 17వ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు కు నాకు జిల్లా పదవి రావడానికి సహకరించిన ప్రతి బిజెపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎలుమ కంటి రాజశేఖర్ బిజెపి ఎస్సి జిల్లా కార్యదర్శి

# ప్రజల రక్షణ కోసమే కార్డెన్ అండ్ సెర్చ్

## -క్రైమ్ డిసిపి సలీమ శేక్ ఐ పి ఎస్


**తరంగలు/వరంగల్ క్రైమ్:**
ప్రజల రక్షణ కోసమే కార్డు అండ్ సెర్చ్ నిర్వహించినట్లు క్రైమ్ డిసిపి సలీమ శేక్ ఐ పి ఎస్ తెలిపారు.వరంగల్ శివనగర్ లో డిసిపి సెంట్రల్ జోన్ ఎసిపి వరంగల్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6:00 గంటల కు శివనగర్ లోని ఏసి రెడ్డి కాలనీ ఏరియాలో సబ్ డివిజన్ సిబ్బంది, సి ఎస్ డబ్ల్యూ ఫోర్స్ సంయుక్తంగా కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ లో సరైన పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ లేని 24 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది.ఏలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న 30వేల రూపాయల విలువ చేసే మద్యం



స్వాధీనం చేసుకోవడం జరిగింది.ప్రభుత్వం చేత నిషేధింపబడిన 5వేల రూపాయల విలువ విలువ చేసే గుట్కాలను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు ఎటువంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని గంజాయి గుట్కా మాదకద్రవ్యాలకు అలవాటై జీవితాలను నాశనం చేసుకోవద్దని అదేవిధంగా సైబర్ నేరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు మద్యపానం సేవించి కానీ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదని క్రైమ్ డి సి పి సలీమ శేక్ ఐ పి ఎస్ .శివనగర్ ప్రజలకు సూచించారు.ఈ తనిఖీల్లో ఇంతే జర్గంజ్ .సిఐ. శివ కుమార్,మట్టెవాడ సిఐ గోపి, మీల్స్ కాలనీ సిఐ మల్లయ్య, వారి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పుణ్యక్షేత్ర సన్నిధి సమీపంలో రూ.5/- భోజనం ఏర్పాటు చెయ్యాలి

## -విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ వినతిపత్రం అందజేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్ర సన్నిధి సమీపంలో నిత్యం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో బస చేసే వారితో పాటు ఇక్కడి సామాన్య భక్తులు వారి ఆకలి తీర్చుకునేందుకు ఇక్కడి హెూటల్స్ లో తినడానికి ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా హెూటల్స్ లో విపరీతంగా ధరలు ఉండటంతో సామాన్య భక్తులు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా దేవాలయం కేంద్రగా ఉన్న నిత్యాన్నసత్రం కూడా భక్తులు చేరుకునేందుకు దూరంగా ఉండటం అక్కడికి చేరుకునేందుకు సరైన మార్గం లేకపోవడం. ఆటో ప్రయాణం కూడా ఎక్కువ ధరలు ఉంటడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని భాగ్యనగరంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే మధ్యాహ్న భోజన పథకం. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో రోజు రెండు పూటలా ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ నుండి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కొకల సందీప్, బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్,ఆలేరు పట్టణ సంయోజక్ ప్యారపు శివకృష్ణ,రాజాపేట మండల సంయోజక్ సట్టు నాని,నల్ల గణేష్ గౌరయిపల్లి బజరంగ్ దళ్ గ్రామశాఖ అధ్యక్షులు,విహెచ్పి గ్రామశాఖ అధ్యక్షులు దుశెట్టి పవన్ కుమార్, భజరంగ్ దళ్ కార్యకర్త మధు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

## -కలకత్తా జూనియర్ మహిళ డాక్టర్ పై జరిగిన అత్యాచారం,హత్యకు నిరసనగా ర్యాలీ



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ ఏనుమాముల మార్కెట్ నుండి బాలాజీ నగర్ జంక్షన్ వరకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా అక్కెనపల్లి యాదగిరి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అతి దారుణంగా ఒక మహిళ డాక్టరు పని చేస్తున్న హాస్పటల్లో ఉద్దేశపూర్వకంగా పక్కా ప్లాన్ తో అత్యాచారం చేసి హత్య చేయడం అతిపాశవిక చర్యగా ఖండిస్తున్నామని, ఇంతటి దారుణానికి కారకుడైన సంజయ్ రాయ్ అనే మానవ మృగాన్ని అతనికి సహకరించిన ఇతరులను వెంటనే గుర్తించి అతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దేశంలో, రాష్ట్రాలలో, వివిధ ప్రాంతాలలో అనునిత్యం మహిళల పైన దాడులు, అత్యాచారాలు,హత్యలు నిరంతరం జరుగుతున్నాయి. వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం నుండి దోషుల గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు మరెక్కడ జరగకుండా మహిళలకు తగు రక్షణ కల్పించాలని యాదగిరి కోరారు.ర్యాలీ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిరాకుల ప్రసంగి, సిలువేరు సుస్మిత, జన్ను ప్రవీణ్, జన్ను చిట్టి, కంది రవి, ఎస్కే పాష, పోలబోయిన శ్రీనివాస్, జనగాం నాగరాజు, పట్టెం మొగిలి, ఎలకంటి రాజలింగం, కానుగంటి రాజు, వినయ్, జన్ను అఖిల్, జన్ను అక్షయ్, ప్రేమలత,ద్రవంతి,బత్తుల ఉమా, మనీలా అనిత,జ్యోతి, సంపత్, మాలతి ఆగయ్య, గౌస్ పాషా, కనక లక్ష్మి, దేవేందర్, శంకరాచారి,సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**-గోపిక,కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

**-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**పినపాక /తరంగాలు**

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు పినపాక మండల కేంద్రంలో ఏడూళ్ళ బయ్యారం శ్రీ విద్య టెక్నో హై స్కూల్ నందు సోమవారం కృష్ణాష్టమి పండుగ కావడంతో ముందస్తుగా శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక,రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది.పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. మంచి వేషధారణలతో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకల్లో శ్రీ విద్య టెక్నో హై స్కూల్ డైరెక్టర్,ప్రిన్సిపాల్, ఉపాద్యాయిలు,టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శ్రీ రామకృష్ణ విద్యాలయంలో శనివారం రోజున కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ మరియు వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరూ శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో ముస్తాబై వచ్చి కోలాటాలు, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, అధ్యాపకులు జూకంటి సిద్ధులు, కృష్ణమూర్తి భీమేష్ ,రమేష్ జయమ్మ,పరమేశ్వరి,వాణీశ్రీ, లక్ష్మీ ప్రసన్న,అన్నపూర్ణ,స్వరూప, దీపిక,సరస్వతి, భవాని,శ్వేత, పావని, భవాని, కవిత, హేమలత,మౌనిక విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యదగిరిగుట్టలో నూతన రెస్టారెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా యదగిరిగుట్ట పట్టణంలో ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.నాణ్యమైన ఆహారాన్ని పట్టణ మరియు భక్తులకు అందించాలని కోరుతూ రెస్టారెంట్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భువనగిరి జాగృతి

# కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ వైస్ ఛాన్సర్ గోపాల్ రెడ్డి**

**-ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల మెనేజ్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు డా. సూర్య నారాయణ రెడ్డి**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆవరణలో 2021- 2024 బ్యాచ్ డిగ్రీ పాసైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సులర్ సిహెచ్ గోపాల్ రెడ్డి, టీ కే ఆర్ కళాశాల డైరెక్టర్ జే వరప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 2003- 2004 సంవత్సరం ప్రారంభించబడ్డ జాగృతి డిగ్రీ కళాశాల అంచెలంచలుగా ఎదిగిన క్రమాన్ని వివరించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోనే కొత్త కొత్త కోర్సులను ప్రవేశపెట్టడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్య, వివిధ వృత్తుల వైపు వెళ్లేలా చూసామన్నారు .డిగ్రీ కళాశాలల నిర్వహణలోనే జిల్లాస్థాయిలో ప్రథమంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. కళాశాల కరెస్పాండెంట్ మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోనే ఇటువంటి కార్యక్రమాన్ని మొదటిసారిగా నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మరియు అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్య అతిథి మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ సిహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా డిగ్రీ పాసైన విద్యార్థులకు ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఎటువంటి నూతన కోర్సులను ప్రతిపాదించిన మొట్టమొదటగా జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ముందుకు రావడం చాలా సంతోషం కలిగించిందన్నారు .ఆ ప్రభావం విద్యార్థుల మోహాల్లో కనిపిస్తుందన్నారు. విద్యార్థులంతా భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయిని చేరుకునేందుకు స్ఫూర్తిగా ఈ కార్యక్రమానికి పిన్నాకిల్ అని పేరు పెట్టారని అన్నారు. మరో అతిథి కేటీఆర్ కళాశాల డైరెక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు మీరందరూ సన్నద్ధం కావాలన్నారు. ఎదురయ్యే ప్రతి ఓటమి విజయతీరాలకు చేరుస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలొ ప్రతి విద్యార్థికి మెడల్ తో పాటు పాస్ సర్టిఫికెట్ అందించడం జరిగినది .కార్యక్రమం ప్రారంభంలో చిన్నారి విద్యార్థులు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్ బాలేశ్వర్, ఎల్మారెడ్డి, బసవరాజు ,వేణు రెడ్డి ,సుధా కిషోరి, వెంకటరమణ, శ్రీనివాస్ వెంకటేష్, ఉపేందర్ రెడ్డి, శైలేష్ ,శ్రావణి,రాజు, సోనీ ,జ్యోతి, బాలరాజు, నవీన్ అన్వర్ పాషా, శంకర్, సవిత ,శివ ,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయండి





**-హైదరాబాద్ కు దీటుగా వరంగల్ అభివృద్ధికి ప్రణాళిక..**

**-2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతి పాదించాలి...**

**-అవసరమైన భూముల సేకరణ చేపట్టాలి...**

**-వరంగల్ నగర అభివృద్ధి పై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష...**

**తరంగాలు /వరంగల్ బ్యూరో:**

వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించడం జరిగి సూచనలు అందించామాని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతి పాదించాలని సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, అశ్విని కమీషనర్ కుడా వైస్ చైర్మన్, గౌతమ్ సిడీఏంఏ, హరిచందన రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి, అజిత్ రెడ్డి కుడా సీపీఓ, కాన్సల్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ డ్రామాలు

**-ఇచ్చిన మాట ప్రకారంగా ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**-అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ చేసి తీరుతాం**

**- టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**

రాజకీయ లబ్ధికోసం బిఆర్ఎస్ పార్టీ రుణమాఫి మీద లేని పోనీ అపోహలు సృష్టించి రైతులను ఆందోళనకు గురి గురిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .మొన్నటి వరకు అధికారంలో ఉండి రైతు సమస్యల పైన ఏమాత్రం పట్టింపు లేని బిఆర్ఎస్ నాయకులు ఈరోజు రోడ్లమీదకు వచ్చి ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు.దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సహోసోపేతమైన నిర్ణయం తీసుకునీ రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రుణమాఫీ కోసం 31 వేల కోట్లు ఆమోదింపజేసి రుణమాఫీ జీవో తీసుకురావడం జరిగిందన్నారు.జూలై 18 న ఒక లక్ష వరకు జూలై 30న లక్షన్నర వరకు ఆగస్టు 15న 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. కేవలం 27 రోజులలోనే దాదాపు 22 లక్షల మంది రైతులకు దాదాపు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. తెలంగాణ చరిత్రలోనే ఇది మొదటిసారి అని అన్నారు.ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ మీద అనవసరమైన నిందలు వేస్తుందన్నారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు తెలిసి కూడా ఏమీ పట్టనట్టుగా ఉండి ఈరోజు మీరు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేయడం ఆస్యస్పదంగా ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు.సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగింది ఆధార్ కార్డు తప్పులు బ్యాంకు వివరాలు సరిగా వంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. రుణ మాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిగణలకు తీసుకొని రైతుల కోసం ప్రతి మండలంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. రుణమాఫి కానీ రైతులు మండల అగ్రికల్చర్ ఆఫీసులలొ దరఖాస్తు చేసుకుంటే ఖచ్చితంగా వారికి కూడా రుణమాఫీ అయ్యేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దృష్ప్రచారాన్ని నమ్మి రైతులు ఎవరు ఆందోళనకు గురి కావద్దు అన్నారు.ఇది రైతు ప్రభుత్వం రైతుల క్షేమం

# కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ





**-ఫౌండేషన్ చైర్మన్ కంది వెంకట్ రాం రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా కార్యక్రమం**

**-విద్యా వాలంటరీ కోసం 6 నెలల జీతం ఏర్పాటుచేస్తాం అని హామీ ఇచ్చిన ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చంద్రకళ రెడ్డి**

**-ముఖ్యఅతిథిగా గా పాల్గొన్న చేయూత ఫౌండేషన్ చైర్మన్,అభినవి కవి, రచయిత వాకిటి రాంరెడ్డి**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నిరుపేద విధ్యార్థులకు సహాయం చేయడం కోసమే కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ స్థాపించాం అని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ కంది చంద్రకళ రెడ్డి అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కంది వెంకట్ రాం రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ ను బహూకరించారు. ఈ సంధర్బంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులకు మునుపటి వైభవం రావడమే మా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు.నిరుపేద విధ్యార్థులకు మా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాలు, సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు,బియ్యం పంపిణీ లాంటి స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని వాటితో పాటు ప్రభుత్వ బడుల్లో ఉండే విధ్యార్థులకు కూడా మా సహకారాలు ఉండాలనే లక్ష్యంగా ఇప్పుడు పని చేస్తున్నాం అని అన్నారు. పాఠశాలకు భవిష్యత్ లో ఎలాంటి సహకారం కావాలన్న మేము అందిస్తాం అని తెలిపారు. సమావేశంలో మాట్లాడుతుండగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత మాకు విద్యావాలంటరి అవసరం ఉందని చెప్పగానే వెంటనే స్పందించిన చంద్రకళా రెడ్డి విద్య వాలంటరీనీ ఏర్పాటు చేసుకోవాలనీ వారికి కావాల్సిన 6 నెలల వేతనం మేము మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తాం అని స్టేజి మీద నుండి ప్రకటించి హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు గఫర్ మాట్లాడుతూ దాతల సహకారం మా పాఠశాలకు ఎంతో అవసరం అని అన్నారు.మైక్ సెట్ అందించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. మా పాఠశాలలో విద్యార్థులు అంత క్రమ శిక్షణతో ఉంటారని అన్నారు .గత ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఈ ఏడాది కూడా తప్పకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం అని తెలిపారు.తల్లి తండ్రుల నమ్మకాన్ని ఓమ్ము చెయకుండా మి పిల్లల్ని ఉన్నతమైన స్థాయికి తీసుక్కెలెందుకు మా ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అభినవ కవి చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. పిల్లలు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్ లో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది పదవ తరగతిలో 10 జి పి ఎ సాధించిన విద్యార్థులకు బహుమతులు మా ఫౌండేషన్ ద్వారా అందిస్తాం అని తెలిపారు.పాఠశాలకు కావాలసిన సౌకర్యాల విషయంలో సహకారం అందిస్తామని అన్నారు. విద్యార్థులకు కొద్ది సేపు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. కవితల రూపంలో అందరినీ ప్రశంసించారు. పుట్టినరోజు సంధర్భంగా వెంకట్ రాంరెడ్డి పై అద్భుతమైన పాట పాడి వినిపించారు.గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి మట్లాడుతూ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిల పెద్ద కుమారుడు కంది శశిధర్ రెడ్డి అనుకోకుండా ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరం అని కొడుకు జ్ఞాపకార్ధంగా అయన పెరుమీదే ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేయడం చాల గొప్ప విషయం అని అన్నారు. పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి కూడా తీసుకు వెళ్లాను అని అన్నారు. త్వరలో ఆయన సహకారముతో పాఠశాలను అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ ఫౌండర్స్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డిని , ముఖ్య అతిథి వాకిటి రాం రెడ్డినీ సన్మానించారు. ఫౌండేషన్ వారు కూడా ఉపాధ్యాబృందాన్ని సన్మానించారు.పిల్లలకు స్వీట్లు చాక్లెట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్, చేయూత ఫౌండేషన్ చైర్మన్,కవి నాయకుడు వాకిటి రామ్ రెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యారాలు రజిత,చాడ శశిధర్ రెడ్డి ,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శాంతమ్మ,కాటేపల్లి మాజీ సర్పంచ్ ఏనుగు నాగిరెడ్డి, గ్రామస్తులు కంచర్ల బీరప్ప , నాగయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్ ఉపాధ్యాయ బృందం నరసింహ రెడ్డి,నాగరాజు, మంజుల,పాండు రంగం,ఉమ రాణి,జైనుల్ల ఉద్దిన్, పుష్పాలత,తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు సంతోష్ మాతృమూర్తి గండి కోట మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఇక్కుర్తి గ్రామంలోని అయిలి గిరిధర్ గౌడ్ ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కొరుటూరు బాలరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా అతడిని పరామర్శించారు.

## చిత్తర్ల బాలయ్య గౌడ్ కుమారుడి వివాహానికీ హాజరైన గొంగిడి దంపతులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బిఆర్ఎస్ నాయకులు చిత్తర్ల బాలయ్య గౌడ్ కుమారుడు పెళ్లికీ హాజరైనా తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు.

## త్వరలో అందుబాటులోకి టేకుమట్ల రాఘవరెడ్డిపేట వంతెన

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**తరంగాలు ప్రతినిధి /భూపాలపల్లి :** త్వరలోనే టేకుమట్ల – రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే తొంభై శాతం నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని టేకుమట్ల – రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న వంతెన పిల్లర్లు కూలిన విషయం తెలిసిందే. అట్టి బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణ పనులను రూ.4.70 కోట్లతో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ సమయంలోనే వంతెన నిర్మాణంను పూర్తి చేసి, వాగవతలి తొమ్మిది గ్రామాలకు రాకపోకల సౌలభ్యం చేస్తున్న సదరు గుత్తేదారుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షుడితో పాటు పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# భవిష్యతరాలకు ఆర్ ఓ ఆర్ చట్టం ఎంతో ఉపయోగకరం

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**-భూ సమస్యల పరిష్కారం కోసమే ఆర్వోఆర్ చట్టం**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**తరంగాలు /వరంగల్ బ్యూరో :** ప్రజలు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టాన్ని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి తీసుకొస్తున్న కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భవిష్యతరాలకు ఉపయోగపడనుందని ఆయన అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన తెలంగాణ హక్కుల రికార్డు (ఆర్వోఆర్) ముసాయిదా బిల్లు పై రైతులు, మేధావులు, ప్రజలు అందించిన సలహాలు సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు.నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ సంధ్యారాణి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణ పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లు పై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాల యానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం ప్రభుత్వానికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఆదనవు జాయింట్ కలెక్టర్ విఠల్, విశ్రాంత రెవిన్యూ అధికారి సురేష్ కోఠార్, సీనియర్ సైంటిస్ట్ మల్లేశం, ప్రభుత్వ ప్లీడర్ నర్సింహ రావు, టిజిటీఏ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ , ట్రెసా అధ్యక్షులు రియజోద్దీన్, న్యాయవాదులు తమ తమ సూచనలు సలహాలు తెలిపారు.గ్రామంలో ని ఆబాది భూ రికార్డులు అప్డేట్ చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని, భూదార్ నంబర్ తొలగించాలని, ఆపిల్ కాల పరిమితిని 30 నుండి 90 రోజులకు పెంచాలని అన్నారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు.ఈ చర్చ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదనవు జాయింట్ కలెక్టర్ విఠల్, విశ్రాంత రెవిన్యూ అధికారి సురేష్ కోఠార్, సీనియర్ సైంటిస్ట్ మల్లేశం, ప్రభుత్వ ప్లీడర్ నర్సింహ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవన్ గౌడ్, సెక్రెటరీ ముదస్సిర్ అహ్మద్, విద్యాసాగర్, తహసిల్దార్ లు, నిపుణులు, న్యాయవాదులు, రైతులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సంబంధిత అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**తరంగాలు/వరంగల్ బ్యూరో :**
ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో జాప్యం వహించకుండా త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్డిఓ కౌసల్య దేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ లతో కలసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ గ్రీవెన్స్ కి దివ్యాంగులు, వృద్దులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. మొత్తం దరఖాస్తు లు (17) రాగా అందులో డిఆర్డిఓ- 08 సివిల్ సప్లై-04 ఆర్డీవో వరంగల్-01, ఎంప్లాయిమెంట్ శాఖ -03 జిల్లా విద్యాశాఖ - 01 ఉన్నాయి. దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరి దయాకర్ రెడ్డి



**తరంగాలు/ పాలేరు ఆర్సి:-**
గుర్రాలపాడు గ్రామానికి చెందిన జడ రాజు కుమారుడు వినయ్ కుమార్ శ్రీ కవితల వివాహం స్థానిక నాయుడు పేట పి.వి.ఆర్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారుఈ కార్యక్రమంలో భద్రకాళి కార్పొరేటర్ సతీష్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మడికొండ సి ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బస్కే రాజేందర్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
మడికోండ పోలీసు స్టేషన్ కు కోత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ పుల్యాల కిషన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు బస్కేరాజేందర్ ఈ కార్యక్రమంలో ఐదులపురం సతీష్ చారి కుమార్ రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## నర్సింహులపేట ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపిన

**-కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు**



**తరంగాలు న్యూస్ బినర్సింహులపేట**
ఇటీవల నర్సింహులపేట ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న మాలోత్ సురేష్ ను సిపిఎం పార్టీ కెవిపిఎస్,ప్రజాసంఘాల నాయకులు గునుగంటి మోహన్, మందుల యాకుబ్, సురేష్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతొ సత్కరించి ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గునుగంటి మోహన్ మాట్లాడుతూ కుల, మత,వర్గ,లింగ బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక కాలంలో యువత చెడు మార్గాలలో ప్రయాణిస్తూ మద్యం కు బానిసై ఉన్నత చదువులకు దూరం అవుతూ తల్లిదండ్రులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వెయ్యాలన్నారు. అదేవిధంగా త్రాగి వాహనం నడిపే వారిపై ఉక్కు పాదం మోపాలని నర్సింహులపేట మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా మరియు నేర రహిత మండలం గా తీర్చిదిద్దాలని కోరారు.

## బీసీల హక్కుల సాధన కోసం సమిష్టి పోరాటానికి సిద్ధం కావాలి

**-బీసీ ఇంటలెక్చువల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
బీసీల హక్కుల సాధన కోసం సమిష్టి పోరాటానికి సిద్ధం కావాలని బీసీ ఇంటలెక్చువల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కామారెడ్డి డిక్లరేషన్ పై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఉద్యమాల కారణంగా వారి హక్కులు సఫలమైనప్పటికి బీసీల హక్కులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులాల వారిగా జనన గణన చేపట్టాలని అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీల అభ్యున్నతికి బడ్జెట్లో 20వేల కోట్ల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి కేంద్ర బడ్జెట్లో రూ 10 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. కంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో బీసీ ఉద్యమానికి ఓరుగల్లు వేదిక కానుందని ఆయన సూచించారు. ఆదివారం హనుమకొండలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ లో బీసీల సమర శంఖారావం పూరించడానికి మండల్ మనవడు సూరజ్ యాదవ్,వివిధ పార్టీల మంత్రులు, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ప్రొఫెసర్ భాస్కర్,ప్రొఫెసర్ విజయబాబు,దారం జనార్ధన్, ప్రొఫెసర్ కృష్ణ బెనర్జీ, వేణుమాధవ్ గౌడ్,తాడిశెట్టి క్రాంతికుమార్, పులి రజనీకాంత్, రవీందర్ గౌడ్, గొల్లపల్లి వీరస్వామి, గోలి సుధాకర్,బుద్ధ వెంకన్న, మాచర్ల శరత్ చంద్ర,పోలేపల్లి రామ్మూర్తి,గంద్రకోట రాకేష్ యాదవ్, నలబోల రవికుమార్, సగర కృష్ణ యాదవ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే ఓటింగ్ శాతం పెరుగుదల

**-ఓటర్ చైతన్య కార్యక్రమాల నివేదికను ఆవిష్కరించిన.**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా.**



**తరంగాలు /వరంగల్ బ్యూరో:**
గత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంగా "స్వీప్" ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాల విజయవంతంలో వివిధ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.గత ఎన్నికలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన జిల్లాలలో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంగా "మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో నిర్వహించిన "ఓటర్ చైతన్య కార్యక్రమాల నివేదిక" ను శనివారం కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమాలైనా, పౌర సమాజ చైతన్యంతో, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్ వరంగల్, హనుమకొండ జిల్లాల కన్వీనర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ "గాంధీ - గుడి" ఆధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఓటర్ అవగాహన "చైతన్య రథం" నుఏర్పాటు చేసుకొని హనుమకొండ, వరంగల్, కాజీపేట త్రినగరిలోని వివిధ కాలనీలలో తిరుగుతు ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్య పరుస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్లేకార్డులతో ర్యాలీలు నిర్వహించి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంపుదలకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వాములం అయ్యామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఎల్ డి ఎం రాజు, ప్రముఖ సామాజికవేత్త, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై చిత్తశుద్ధి ఏదీ..?





**-ఆత్మకూరులో రైతుల పోరు**
**-రైతులతో కలిసి ధర్నాలో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**తరంగాలు ప్రతినిధి /పరకాల :**
రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రాష్ట్రంలో సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోవడం సర్కారు చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నదని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రుణమాఫీపై ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో రైతులను ఆగం చేసి మళ్లి మోసం చేయవద్దని సూచించారు.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ రణం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే రైతులమీద మీకు ప్రేమ ఉంటే సొసైటీలు, బ్యాంకులలో పర్యటించి ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో..ఇంకా ఎంతమందికి చేయాలో



లెక్కలు తీయండి.ఆత్మకూరు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయి.అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దామెర, ఆత్మకూరు మండలాల రైతులు , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేసాం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్



**తరంగాలు న్యూస్ బినర్సింహులపేట**
ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో మండల కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. తాము ఇతర ఖర్చులన్నీ తగ్గించుకుని ప్రజలకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా తాము రుణమాఫీ చేశామని, ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తామని రమేష్ తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయట్లేదని, కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ పేర ప్రజలను రెండుసార్లు మోసం చేసిందని, రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారని రమేష్ విమర్శించారు. చేసిన మంచి పనిని కూడా తాము ప్రచారం చేసుకోలేదని, గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ దస్రు నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ పి ఎస్ ఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎర్ర నాగి రమేష్ గుండాల బిక్షం గుండ గాని వెంకన్న గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య రమేష్ ఐలయ్య అనిల్ నాయక్ శ్రీనివాస్ ఎంకన్న రవి యాదగిరి కాసయ్య కన్నా రమేష్, మల్లయ్య మధు మధుకర్ రెడ్డి ధనుంజయ అనిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్, చంద్రారెడ్డి అశోక్ రెడ్డి రవీందర్ రెడ్డి రాజు కుమార్ ఏరానాగి వెంకన్న రాజేందర్ నాయక్ లచ్చు ముఖేష్ నాగరాజు నరేష్ గౌడ్ వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఆర్ఓఆర్ చట్టం ,ముసాయిదా బిల్లుపై సూచనలు అందజేయాలి.

## -కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.



**తరంగాలు/భద్రాది ప్రతినిధి/**
శనివారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 20 24 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ చెప్పారు . నూతన చట్టం రూపకల్పనలో రైతులను, ప్రజలను మేధావులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్ షాప్ లో నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. బిల్లు అంశాలు,రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఉద్దేశంతో ముసాయిదా బిల్లుపై మేధావులు విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. రైతులు మాట్లాడుతూ చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వే నిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, పాత చట్టాలను మార్చి, కొత్త చట్టాలలో ప్రతి సంవత్సరం పహానీలలో నమోదు ఉండాలని, శిస్తు వసూలు మళ్లీ పెట్టాలని, కాస్త కాలం ఉండాలని,ఆర్వోఆర్ ను సవరించాలని, పొజిషన్ కాలం ఉండాలని కబ్జా ఉన్న రైతులకే పట్టా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కొత్త చట్టం గురించి తెలపాలని, గ్రామాల వారిగా ఉన్న సర్వే నెంబర్లలో భూమి ఎక్కువగా ఉంటుందని సరిచేయాలని, భూమి అమ్మిన వారి పేర్లను తొలగించాలని, ధరణి పోర్టల్ వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని దాన్ని తీసేయాలని, ఈ చట్టం ద్వారా గతంలో జరిగిన తప్పులు మళ్ళీ జరగకూడదని, భూములను మ్యాపింగ్ చేయాలని, రైతుబంధు తీసుకుంటున్న రైతుల భూములను పరిశీలించాలన్నారు. ఆధార్ నమోదు తో పాటు మరేదైనా కార్డు కంపల్సరిగా తీసుకోవాలని, కొత్త చట్టంలో అప్పీల్ ఉండాలని, పొజిషన్ కాలం కూడా ఉండాలని, ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రాయాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతోషంగా ఉందని, సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్ట్ రిజిస్ట్రేషన్ లో సర్టిఫికెట్స్ అన్ని అప్లోడ్ చేయాలని, జమాబందీ జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా లెవల్లో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేటదారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే ror2024-rev@telangana.gov.in వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ బార్ అసోసియేషన్ సభ్యులు సోమేశ్, తాసీల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, అరిటైర్డ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హరిహర పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండలోని హరిహర పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకౌంటెంట్ సుమలత, సోనియా, సుమతి, అపర్ణ,లావణ్య,శంకరమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం పిల్లల కళా నైపుణ్యాలను తిలకించి ఉపాధ్యాయులు అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని, విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు కోరారు.

# నోవా అగ్రిటెక్ రైతు సోదరులకు నాణ్యమైన ఉత్పాదనలను అందిస్తుంది



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
నోవా అగ్రి గ్రూప్,అయ్యప్ప ఆగ్రో ఏజన్సీస్,వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ లో రిటైలర్స్ మీట్ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నోవా అగ్రి గ్రూప్ తరపున అయ్యప్ప ఆగ్రో ఏజన్సీస్ - వరంగల్ యజమాని మధుసూదన్ రెడ్డిని కంపెనీ యొక్క డిస్ట్రిబ్యూటర్‌గా పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో నోవా అగ్రిటెక్ డైరెక్టర్ చెరుకూరి రాజేష్ మాట్లాడుతూ... ఈ జనవరి 22న నోవా అగ్రిటెక్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా మార్కెట్లోకి అడుగుపెట్టి విజయవంతంగా 144 కోట్ల రూపాయలను సమీకరించి, షేర్ మార్కెట్‌లో లాభాల బాటలో నడుస్తుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులనుండి 14.20 కోట్లతో కొత్త ఫార్ములేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.నోవా అగ్రి గ్రూప్ సౌత్ ఇండియా - నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ కె. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా మార్కెట్లోకి ప్రవేశపెట్టబడిన నూతన ఉత్పాదనలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, రాబోయే కాలంలో కూడా మరిన్ని నాణ్యమైన ఉత్పాదనలను తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.తెలంగాణ జోనల్ మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా బలమైన డీలర్ నెట్‌వర్క్‌తో నోవా అగ్రి గ్రూప్ రైతు సోదరులకు అందుబాటులో నాణ్యమైన ఉత్పాదనలను అందిస్తుంది. దీనికోసం సహకరిస్తున్న డీలర్ మిత్రులకు ధన్యవాదాలు,మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నోబుల్ సతీష్,క్రాంతి రమేష్, రావుల అనిల్ తదితరులు సహా 160 మంది హాజరయ్యారు

# వృద్ధులకు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు వరం

## - డాక్టర్ అనితా రెడ్డి



**తెలంగాణ ప్రతినిధి /వరంగల్ :**
సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ ,అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి వివిధ వృద్ధ ఆశ్రమాలు సందర్శించారు.హన్మకొండ లోని లార్డ్ వృద్ధాశ్రమం సాయి వృద్ధ ఆశ్రమం ,బోగవెల్లి వెలమ సంక్షేమ వృద్ధ ఆశ్రమంలో ఉన్న వారికి వృద్ధుల చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధ ఆశ్రమంలో ఇస్తున్న సౌకర్యాలు,వారి సాధక భాధకాలు వృద్ధులను అడిగి తెలుకున్నారు.అనంతరం జిల్లా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ట్రిబ్యునల్ బెంచ్ వృద్ధులకు ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. వివిధ వృద్ధాశ్రమాలలో ఉన్న వారు తమకు ఎవరు లేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వృద్ధులకు చేయూత నివ్వడానికి అందరం ఉన్నామని అన్నారు. నేటికాలంలో వయోవృద్ధులను వేధించడం, మరియు నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్పలేని సమస్యగా రూపుదాల్చిందని ఆవేదన వెలిబుచ్చారు.వయో వృద్ధుల పట్ల సానుభూతి తో కాకుండా సహానుభూతితో చర్యలు అందించాలని కోరారు. వేధింపులకు గురైన వయో వృద్ధులు తగు సలహా పునరావాసం నిమిత్తం 14567 టోల్ ఫ్రీ నంబర్ల లో సంప్రదించాలని కోరారు. ఆశ్రమాలు నడిపేవారు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడపాలని, లైసెన్స్ తీసికొని నడపాలని విధిగా లైసెన్స్ లు రెనివల్ చేయించుకోవాలని , ఫైల్స్ ,సి.సి.కెమరాలు మెయింటెన్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వయో వృద్ధులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి తో పాటు, డాక్టర్ చంద్రమౌళి, దేవాచారి, సరళ, ఆశ్రయ నిర్వహకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలి
## -పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి /హనుమకొండ:**
రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలని,దూరదృష్టి తో రోడ్డు పనులకు అటకం లేకుండా చూడాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ నియోజకవర్గ పరిధిలోని 5వ వార్డు కొత్తూరు జెండాలో రూ.40లక్షల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్, రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం స్థానిక కాలనీ వాసులతో మాట్లాడారు.శంకుస్థాపన చేసిన పనులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.వార్డులో నీళ్ల (పాత పైపుల వలన ) సమస్య ఉంది అని మహిళలు తెలియజేయడంతో వెంటనే తక్షణ మరమ్మత్తులకు నిధులను కేటాయించారు.అనంతరం వార్డులో ఉన్న పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్, నల్లబోలు సతీష్,డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రవణ్, సతీష్, కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, సురేష్, వేణు, రమేష్, వెంకటేశ్వర్లు, బంక రాకేష్, యూత్ నాయకులు రాకేష్, సత్యనారాయణ, ప్రశాంత్, శుభాష్,సీనియర్,కాంగ్రెస్ పార్టీ సీనియయ్ నాయకులు, మహిళా నాయుకురాళ్లు, యువజన నాయకులు, కాలనీ వాసులు,అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ ధర్నాలు

## - కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**తరంగాలు/ఖమ్మంటౌన్/**
రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అసూయతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50 వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడి చేసి అనుమతులు లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ది పొందాలని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని, అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

# ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి

**-ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డం నాగార్జున**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్ లోని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఫ్ డి ఎస్)ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ వరంగల్ పట్టణంలోనీ కొత్త వాడాలో ఉన్నటువంటి ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలకు రాష్ట్ర విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్ తీసుకొని అక్రమంగా జూనియర్ కళాశాలను నడిపిస్తున్న యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేటలో ఉన్నటువంటి ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల కోడ్ ని ఉపయోగించి ఇక్కడ పర్మిషన్ ఉందని చెప్పి తల్లిదండ్రులను విద్యార్థులను ప్రభుత్వాన్ని నమ్మించి మోసం చేసి అడ్మిషన్ తీసుకొని నడిపిస్తున్నారు. ఈ విధంగా తల్లిదండ్రులను మోసం చేస్తున్నటువంటి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా గత జూన్ 22 తేదీన కూడా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ నుండి స్థానిక డి ఐ ఈ ఓకి కూడా మెమోరాడం ఇవ్వడం జరిగింది కానీ డిఐఈఓ తక్షణమే స్పందించి ఎంక్వయిరీ చేయాల్సిన అవసరం ఉంది కానీ ఆ కళాశాల యజమాన్యంతోని లోపాయి కార ఒప్పందాలు కుదుర్చుకొని విచ్చలవిడిగా అడ్మిషన్లు తీసుకొని అక్రమంగా జూనియర్ కళాశాల నడిపించే విధంగా స్థానిక వరంగల్ డిఐఈఓ సహకారంతోనే ఇది నడుస్తుందని చెప్పి చెప్పగానే చెప్పినట్లుగా అర్థమవుతుంది కాబట్టి తక్షణమే ఆ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలను సీజ్ చేసి నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి డిఐఈఓ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా విద్యాశాఖకు హెచ్చరిక జారీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వస్కుల భరత్, రాష్ట్ర కోశాధికారి పోతిగంటి కాశి, వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ ఒక భూటకం మోడీ ఆడిన ఒక నాటకం

**-ఈ దేశానికి దిశ దిశ భారత రాజ్యాంగ మాత్రమే**



**తరంగాలు/ఖమ్మం టౌన్/**
మాల మహానాడు జిల్లా కన్వీనర్ దామాల సత్యం. మాట్లాడుతూ ,ఈ దేశంలో వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న నాయకురాలు మాయావతి వర్గీకరణ వద్దు రాజ్యాధికారం ముద్దు అని మాన్యశ్రీ కాన్సిరాం ఆనాడే చెప్పినారు. దేశంలో రిజర్వేషన్లను నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం ఆడుతున్న పెద్ద నాటకం, సుప్రీంకోర్టు అనేది న్యాయం చెప్పడానికి ఉండాలి గాని ఇలా అడ్డగోలు తప్పుడు తీర్పులు ఇవ్వటం కాదు , భారత పార్లమెంటు వ్యవస్థలో భారత పార్లమెంటు చట్టాల్ని చేస్తుంది, తదుపరి రాష్ట్రపతి ఆమోదం తెలుపుతారు . కానీ ఇక్కడ బిజెపి ప్రభుత్వం ఏవైతే చెప్తుందో అదే సుప్రీంకోర్టు చేస్తుంది కాబట్టి ఈ తీర్పును దేశవ్యాప్తంగా కూడా వ్యతిరేకించి ఆగస్టు 21న భారత్ బంద్ నిర్వహించారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ,సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టు వేసి, దళితుల జనాభా కి అనుకూలంగా రిజర్వేషన్ పెంచాలి ,కానీ ప్రభుత్వాలు దళితుల మధ్య చిచ్చుపట్టే విధంగా చేయకూడదు, ఈ దేశంలో బహుజన సమాజ్ పార్టీ బహేన్ కుమారి మాయావతి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు, కాబట్టి ఈ వర్గీకరణ ఒక బూటకం ,కాబట్టి దీనిపై భారతదేశం దళిత సమాజం జాగ్రత్తగా ఉండాలి, రాబోయే రోజుల్లో యావత్ దళిత సమాజం అధికారం కోసం పాటుపడాలని సత్యం పిలుపునిచ్చారు.

# సింగరేణి మండలంలో అదనపు కలెక్టర్ అకస్మీక తనిఖీలు.

**తరంగాలు/కారేపల్లి/**
సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ సింగరేణి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలల్లో వంటగది, పరిసరాలు పరిశీలించారు. స్టోర్ లో సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. చదువు ఎంతో ముఖ్యమైనదని, చదువుతోనే ఉన్నత స్థానం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల నిర్వహణ, శాంపిళ్ళు టి హబ్ కు పంపుతున్నది, మందుల లభ్యత ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి





**-గెలిచిన నాటినుంచి నియోజకవర్గమే కుటుంబంగా భావించి నిత్యం ప్రజలమధ్యనే ఉంటున్నా**
**-క్షేత్ర స్థాయి నుంచే ప్రక్షాళన జరపి,పనిచేసిన వారికే పట్టం...**
**-అన్యాయాన్ని సమర్థించేది లేదు,తప్పుచేస్తే ఎవరైన ఉపేక్షించేదిలేదు..**
**-పార్టీ, ప్రభుత్వం జోడేడ్ల మాదిరి నడిపించాలి..**
**-28నుంచి వార్డుల్లో క్షేత్ర స్థాయిలో, అధికారులతో పర్యటన..**
**-దేశంలోనే 11ఏళ్ళు సుదీర్ఘ డీసీసీ అధ్యక్ష పదవిలో కొనసాగిన ఏకైక వ్యక్తిని..**
**-కొత్త వారికీ అవకాశం ఇవ్వాలని అధిష్టానినికి తెలియజేసిన..**
**-కొత్త ఓటర్ల నమోదు,ఓట్ల మార్పులో అందరికీ అవగాహన కల్పించాలి..**
**- నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
పదేళ్ల సుదీర్ఘ పోరాటాల నడుమ కార్యాలర్తల శ్రమ, ప్రజల నమ్మకంతో ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికే పదవులు ఉంటాయని హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన 8నెలల తరువాత మొదటి సారి సమావేశం నిర్వహించుకుంటున్నామని, అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధికారం కోసం, నా గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో సమూచిత స్థానాలు ప్రభుత్వ పరమైనవి,పార్టీ పరమైనవి కల్పిస్తానని అన్నారు. ప్రజలు మనకు అనితర భాద్యతలు ఇచ్చిన తరుణంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. అందరికీ ఒకేసారి పదవులు రాకపోయినా ఎవరు అధైర్య పడవద్దని, పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తించి భాద్యతలు కల్పస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో దేశంలోనే ఎక్కువ రోజులు పార్టీ అధ్యక్షుడిగా కొనసాగానని, ఇప్పుడు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధిష్టానికి తెలియజేశనని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదలను డివిజన్ వారీగా నివేదికలు తయారుచేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ కావ్య గెలుపులో భారీ మెజారిటీ ఇవ్వడం పట్ల ఏఐసీసీ హర్షం వ్యక్తం చేసింది. పరిపాలన పరమైన ప్రణాళికలు, పార్టీ అభివృద్ధి రెండు కూడా సమావుజ్జిగ సాగాలని కోరారు. పార్టీలో స్థాయిని బట్టి పదవులు, ప్రతి రెండు లేదా మూడు ఏళ్లకు ఒకసారి ఉంటాయన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ డివిజన్ అధ్యక్షులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకత్వంలోనే పార్టీ యొక్క అభివృద్ధి కీలకంగా ఉంటుందని,వారి యొక్క పనితనం మెరుగ్గా లేకుంటే పార్టీ మనుగడకే ప్రమాదం వాటిళు ృతుందన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నానని, ప్రజా సమస్యల నిర్మూలన కోసం నేనెప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒక కమిటీ నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ .వి.శ్రీనివాస్ రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్ లు పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయశ్రీ రజాలి, ఏనుగంటి రాములు, మాజీ కార్పొరేటర్లు, బుద్ధ జగన్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, బోడ డిన్న, నాగరాజు, అశోక్, రావుల సదానందం, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ,పెరుమాండ్ల రామకృష్ణ, అజీజ్ ఉల్లా బేగం,పల్లకొండ సతీష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, అంకుస్,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేరీ, సరళ, కొంటె సుకన్య, స్రవంతి, రహీమున్నిసా మరియు డివిజన్, వార్డు అధ్యక్షులు, యువజన సంఘలా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ జిల్లా లా ఉద్యోగ బదిలీలను పున పరిశీలించాలి.

**-టి ఎస్ ఎస్ ఎ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దామల సత్యం.**



**తరంగాలు/హైదరాబాద్ సిటీ/**
రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో సాధారణంగా జరిగి ఉంటే బాధే ఉండదు కాదు ,కానీ అనేక శాఖలలో బదిలీలు అనుకున్నట్లుగా కాకుండా వారికి అనుకూలంగా జరిగినట్లు ఆరోపణలు, మరికొన్ని శాఖల్లో అయితే పేరుకుపోయి ఎప్పటినుండో ఒకే దగ్గర పని చేస్తున్నా కానీ వారు బదిలీలు కాకుండా అక్కడే పీఠాలు వేసుకొని ఉన్నారు ,మరి కొంతమంది అయితే అట్లా బదిలీ అయ్యారో కాలేదో వెంటనే డిప్టేషన్లు అంటూ మళ్లీ అదే పీఠానికి అతుక్కొని ఉండటానికి, డిస్ప్లే డిప్టేషన్ల రూపంలో మళ్ళీ అక్కడికి వచ్చి ఉన్నారని ఆరోపణలు భారీగా వస్తున్నాయి, కాబట్టి ఇప్పటికైనా దీనిపై జిల్లా పాలన అధికారి ,సమక్షించి డిప్టేషన్లు, బదిలీలు, అనేక సంవత్సరాలు ఒకే దగ్గర పని చేస్తున్న వారిని మళ్లీ పరిశీలించాలని, తెలంగాణ సోషలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం తెలిపారు,

# నూతన దంపతులను ఆశీర్వదించిన మార్నేనీ



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
మడికొండ రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన ఎస్సార్ విద్యా సంస్థల అధినేత వరద రెడ్డి మనవరాలు సంజన-గౌతమ్ ల రిసెప్షన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు నూతన దంపతులను ఆశీర్వదించారు.

# బాలుర సదరం కేంద్రం "వరంగల్ లో ఏర్పాటు చేయాలి "

**-ప్రభుత్వ బాలుర సదరం తరలింపుతో ఇబ్బందులు**
**-వరంగల్ జిల్లా కేంద్రం నుంచి మహబూబాబాద్ కు తరలించిన అప్పటి ప్రభుత్వం**
**-మహబూబాబాద్ లో సరైన సౌకర్యాలు లేవంటున్న పిల్లలు, సిబ్బంది...**

**తరంగాలు /వరంగల్ బ్యూరో :**




వరంగల్ జిల్లా కేంద్రంలో ఉండే ప్రభుత్వ బాలుర సదరం మహబూబాబాద్ కు తరలించడం ఇబ్బందులకు దారి తీస్తోంది. పిల్లలు, సిబ్బందికి అందుబాటులో ఉంటూ అన్ని వసతులు కలిగిన వరంగల్ బాలుర సదరాన్ని మహబూబాబాద్ లో ఏర్పాటు చేయడం అటు పిల్లలు, సిబ్బందికి లేనిపోని అవస్థలు కలగజేస్తోంది. మహబూబాబాద్ లోని బాలుర సదరంలో పిల్లలకు కనీస సౌకర్యాలు లేవని, సిబ్బందికి తగిన వసతులు కూడా లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దూర ప్రాంతం నుంచి వచ్చే వారు ఇక్కడికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. 2007లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ జిల్లా కేంద్రంలో బాలుర సదరం కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న జనగామ,ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ ప్రాంతాలతో పాటు కరీంనగ ర్, నిజామాబా ద్ జిల్లాలకు చెందిన బాలురు కూడా వరంగల్ సదరం కేంద్రం లోనే ఉండేవారు. దాదాపు దశాబ్దన్నర కాలంపాటు నిరాటంకంగా కొనసాగిన ఈ కేంద్రాన్ని 2021లో నాటి కేసీఆర్ ప్రభుత్వం హఠాత్తుగా మహబూబాబాద్ కు తరలించింది. పిల్లలు, సిబ్బందికి కనీస వసతులు లేకపోయినప్పటికీ 2023లో మహబూబాబాద్ లో హడావుడిగా బాలుర సదరం కేంద్రాన్ని ప్రారంభించారు. నాటి నుంచి మహబూబాబాద్ కు రాకపోకలు సాగించడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖ, ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ బాలుర సదరాన్ని మళ్లీ వరంగల్ జిల్లా కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

s
Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**